బూచేపల్లికి శుభాకాంక్షలు తెలిపిన మారెళ్ళ సర్పంచ్

విశాలాంధ్ర-ముండ్లమూరు : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చీమకుర్తిలోని తన నివాసంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలను మారెళ్ళ సర్పంచ్ గోపన బోయిన వెంకటేశ్వర్లు, నలబోతుల వీరాంజ నేయులు, గోపనబోయిన చిన్న శ్రీనివాసరావులు కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వారికి బూచేపల్లి కుటుంబ సభ్యులు బివిఎస్ ట్రస్టు ద్వారా స్వీట్లు క్యాలెండర్లు డైరీలు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దిరిశాల రాజారెడ్డి. లింగ రామ చంద్రారెడ్డి. కంసాలి కోటేశ్వరరావు. సుంకర భాస్కర రెడ్డి. వెల్లంపల్లి పుల్లయ్య. చొప్పరపు శ్రీను ంపాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

సుదీర్ఘ చరిత్ర కలిగిన దినపత్రిక 'విశాలాంధ్ర'

విశాలాంధ్ర-ముండ్లమూరు : తెలుగుపత్రిక రంగంలో సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక దినపత్రిక విశాలాంధ్ర దినపత్రిక అని ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి అన్నారు. విశాలాంధ్ర 2023 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆమె ఆదివారం స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ విశాలాంధ్ర తెలుగు దినపత్రిక బడుగు బలహీన కర్షక ఉద్యోగుల ఆశాజ్యోతి విశాలాంధ్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తాతపూడి మోజేష్ రత్నం రాజు, ఉల్లగలు సర్పంచి జనమాల నాగేంద్రం పిచ్చయ్య, అన్నపురెడ్డి బిక్షాలురెడ్డి, నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

ఎస్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : 2023 ఎస్‌టియు డైరీ, క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మకి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖఅధికారి విజయభాస్కర్‌ని కలిసి ఎస్‌టియు ఉపాధ్యాయ సంఘ పక్షాన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఆర్థిక కార్యదర్శి నరసింహారెడ్డి, రాష్ట్ర ఎన్నికల ట్రిబ్యునల్ నెంబర్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గవిని శివశంకర్, రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాసులు, నాయకులు రాము, సింగారెడ్డి రెడ్డి, యేసునాదం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండల కేంద్రంలోని మాజీ సైనికుల భవన్‌లో ఆదివారం నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. మాజీ సైనికులు ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమములో మాజీ సైనికుల మండల అధ్యక్షులు బొల్లా బాలిరెడ్డి, జై జవాన్ సేవా ఫౌండేషన్ కోశాధికారి పూనూరు గురువారెడ్డి, కామిరెడ్డి వెంకటరెడ్డి, సర్పంచ్ అల్లూరయ్య, నెమిలయ్య, హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మన్ డి. సిద్దయ్య, కొనతం చెన్నారెడ్డి, సాధు రవి, నాగిరెడ్డి రమణారెడ్డి, గాలెయ్య, నర్రా రమణారెడ్డి, షేక్ హుస్సేన్ సాహెబ్, పాల్గొన్నారు.

గెలుపొందిన విజేతలకు నగదు బహూకరణ

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని ఇమ్మడి చెరువు గ్రామపంచాయతీలో ఐఎండి మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. గెలుపొందిన మొదటి విజేతకు 15116 హుస్సేన్ పురం ఎంపీటీసీ దేవిరెడ్డి జనార్దన్‌రెడ్డి బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలను ప్రోత్సహించాలని తద్వారా ప్రజలలో ఉత్సాహం పెరుగుతుందని యువత పలు రకాల ఆటలను ఆడటం ద్వారా శారీరక దారుడమే కాక మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తుందని అన్నారు. ఈ క్రికెట్ నిర్వహణకు కావలసిన సదుపాయాలను కల్పించారు.

ప్రజాప్రతినిధుల ఇళ్లవద్ద కోలాహలం

- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు
- పెద్ద ఎత్తున తరలివచ్చి తమ నేతలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు

విశాలాంధ్ర-మార్కాపురం : నూతన సంవత్సర వేడుకలు డివిజన్ కేంద్రమైన మార్కాపురంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యంగా ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి, జిల్లా వైసీపీ అధ్యక్షులు జంకే వెంకటరెడ్డి, టీడీపీ మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాల మురళి క్రిష్ణ, వైసీపీ రాష్ట్ర సెక్రటరీ లు డాక్టర్ యమ్.షంషీర్ అలీభేగ్, వెన్నా హనుమారెడ్డి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశినాథ్, సిపిఐ సెక్రటరీ అందె నాస రయ్య, సిపిఎం సెక్రటరీ డి.సోమయ్యలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజెప్పే క్రమంలో వారి కార్యాలయాలు ప్రజలతో కళకళ లాడాయి. దీనికి తోడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన పార్టీలైన అటు వైసీపీ ఇటు టీడీపీ కార్యకర్తలు తమ నేతల నివాసాల వద్ద హాల్ చల్ చేశారు. ఉదయం 6 గంటల నుండే ఎమ్మెల్యే కెపి నాగార్జున రెడ్డి, జిల్లా అధ్యక్షులు జంకే వెంకటరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన నేత ఇమ్మడి కాశినాథ్‌ల నివాసాలకు ప్రజలు రావడం జరిగింది. ముఖ్యంగా నియోజక వర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు తమ పార్టీ అగ్రనేతలకు శుభాకాంక్షలు తెలిపేందుకు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. జవహర్ నగర్‌లో నివాసం ఉంటున్న వైసీపీ నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డిని కూడా అ పార్టీ కార్యకర్తలు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు వైసిపి నాయకులు అధికారులు మార్కాపురంలోని ఎమ్మెల్యే కె.పి నాగార్జునరెడ్డి గృహం వద్ద ఎమ్మెల్యే నాగార్జున రెడ్డిని కలిసి పుష్పగుజ్జాలు ఉంచి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల టిడిపి మండల నాయకులు మార్కాపురంలోని టిడిపి ఇన్చార్జి కందుల నారాయణరెడ్డిని కలిసి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల స్థాయి అధికారులు ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పొదిలిలోని మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి గృహం వద్ద ఉడుముల శ్రీనివాసులురెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీపీ మురళి కృష్ణ జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు వైకాపా కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నెట్టు వెంకటరెడ్డి జెన్నీఫా మాజీ ఎంపీపీ ఉడుముల రామ నారాయణరెడ్డి నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి సూరవరం పెద్ద వెంకటరెడ్డి ఎస్సీ సెల్ కార్యదర్శి చిలుకూరు కోటేశ్వరరావు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు వైకాపా నాయకులు మండల స్థాయి అధికారులుమాజీ సర్పంచి వైసిపి నాయకుడు ఉడుముల గురువారెడ్డి పాల్గొన్నారు.

మాజీ మంత్రికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మాజీమంత్రి ఒంగోలు వాసి బాలినేని శ్రీనివాస్ రెడ్డికి వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోల్లా సుబ్రమణ్యం ఆదివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ క్రమంలో వారు మాట్లాడుతూ 2023 సంవత్సరంలో వైభవాలు కలిగి సుఖశాంతులతో అన్ని విధాల ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసి దేవరకొండ సుబ్రమణ్యం, చిట్టి నరసింహారావు, కనుమల్లపూడి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ముత్తుములకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కంభం : నూతన సంవత్సరం సందర్భంగా గిద్దలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డికి టీడీపీ నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలిపిన తెలుగు దేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అతార్ షేక్ హుస్సేన్ (దాదా), సయ్యద్ ఖాసిం.షేక్ మహబూబ్, ఇర్షాద్, అల్తాఫ్, జాఫర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బుర్రకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : హనుమంతునిపాడు మండలం ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి ఆదివారం కనిగిరి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు టీటీడీ పాలక మండల సభ్యులు, శాసనసభ్యులు బుర్ర మధు సూదన్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కత్తి తిరుపాలు, జగదావి కొండమరాజు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేద్దాం

కలెక్టర్ విజయకృష్ణన్

విశాలాంధ్ర-చీరాల : నూతన సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులకు సూచించారు. ఆదివారం 2023 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌ను జిల్లా అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ బాపట్ల నూతనజిల్లాను అన్ని శాఖలను ప్రగతి పథంలో నడపాలని, రాష్ట్ర స్థాయిలో బాపట్ల జిల్లాను ముందు వరుసలో నిలపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి,పౌర సంబంధాల అధికారి మోహన్ రాజు, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, జిల్లా రవాణా శాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, పౌర సరఫరాల శాఖ డిఎస్‌ఓ విలీమ్స్,డిఎం శ్రీలక్ష్మి,డిసిఓ రామా రావు, జిల్లా పంచాయతీ అధికారి రమేష్,చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని,బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి పార్థసారథి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బుర్రకు శుభాకాంక్షలు తెలిపిన బాలాజీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా హనుమంతునిపాడు మండల తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ, మహిళా మండల అధ్యక్షురాలు కస్తాల బేబీ ఆదివారం కనిగిరి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు టీటీడీ పాలక మండల సభ్యులు మరియు శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా శాలవతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుర్ర మధుసూదన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న కస్తాల బాలాజీ, బేబీ

వైసీపీ ముఖ్యనేతలకు బూచేపల్లి వర్గం శుభాకాంక్షలు

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్‌రెడ్డి తదితరులను ఆదివారం పలువురు బూచేపల్లి వర్గ వైసిపి నేతలు ఆదివారం వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తాళ్లూరు మాజీ ఎంపీపీ రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి పి మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కోటా రామిరెడ్డి, తదితరులు ముందుగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిలను కలసి బొకేలిచ్చి శాలువాలు కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మాజీ మంత్రి ప్రకాశం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి తదితరులను కలిసి బొకేతో శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు గువ్వల శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి బాలినేనికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఎంపీపీ నల్ల మలపు అంజమ్మ కృష్ణారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం అటహాసంగా నిర్వహించారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. ఈ వేడుకలలో ఇన్చార్జ్ ఎంపీడీవో వేణు కుమారి, సీనియర్ అసిస్టెంట్ కల్పన, ఏపీఎం రవికుమార్, ఏపీఓ ధనుంజయ వర్మ, ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ విజయ కుమారి పార్టీ సీనియర్ నాయకులు పోలినేని కోటేశ్వరరావు, ఇస్తర్ల అంజయ్య, ఈదుముడి గ్రామ సర్పంచ్ భోలే లక్ష్మీ వీరంజనేయులు, ముప్పాళ్ళ గ్రామ వైసిపి సీనియర్ నాయకులు జెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీ పద పవన్, తాటి అనురాధ, ఘట్టమనేని అశోక్ ఝాన్సీ వోకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పొట్టేటి అశోక్, తోకల శ్రీనివాసరావు అక్కేసు గండు వెంకట్రావు, పాలేరు నాగేశ్వరరావు, మద్దిసాని నాగేశ్వరరావు, చేకూరిపాడు గ్రామ సర్పంచ్ రమేష్, నల్లూరి ప్రమోద్, గోపిరెడ్డి, ఏపీటీఎఫ్ నాగులుప్పలపాడు మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈశ్వరయ్య మౌలాలి, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి జేవిఆర్, మాజీ కార్యదర్శి ఉమనేని రామారావు, టి ఆంజనేయులు, ఎన్.సంజీవకుమార్ శ్రీమన్నారాయణ, డివిమురళి, హరిబాబుల్ రెడ్డి, షేక్ అల్లాబక్షు, కాట్రగడ్డ వెంకట్రావు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కామ్రేడ్ పొత్తూరి పేరయ్యకు ఘన నివాళి

విశాలాంధ్ర-మద్దిపాడు : జిల్లా కమ్యూనిస్టు నేత, కీ.శే.నల్లూరి అంజయ్య సహచరుడు నిబద్ద కమ్యూనిస్టు కామ్రేడ్ పొత్తూరి పేరయ్య గత నెల రోజుల నుంచి వృద్ధాప్య అనారోగ్య సమస్యలతో బాధపడుతూ శనివారం అర్ధరాత్రి తుదిశ్వాస విడిచారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం పెదకొత్తపల్లి పంచాయితీ మారెళ్లగుంటపాలెంలో కామ్రేడ్ పొత్తూరి పేరయ్య జన్మించారు. మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించిన కామ్రేడ్ పొత్తూరి పేరయ్య నల్లూరి అంజయ్య నేతృత్వంలో యువజన సంఘం సభ్యునిగా గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు సీపీఐ ధర్నా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1948-51 మధ్య కమ్యూనిస్టు పార్టీ నిర్బంధ కాండం అమలు జరిగిన కాలంలో పశ్చిమ నల్లమల అడవుల్లో అజ్ఞాతవాసం గడిపారు. అజ్ఞాతవాసం నుంచి బయటకు వచ్చిన తరువాత గ్రామంలోని దళితులు తాగునీటి అవసరాల నిమిత్తమై చెరువులో నీళ్లు ముంచుకుంటుండగా ఆనాడు అగ్రవర్ణ రైతులకు, దళితులకు జరిగిన పోరాటంలో దళితుల పక్షాన నిలబడి పోరాడినటువంటి కమ్యూనిస్టు కామ్రేడ్ పొత్తూరి పేరయ్య ఒకరు. సేవా కార్యక్రమాల్లో ముందుండి పార్టీ అభివృద్ధికి తనవంతుగా గ్రామంలో ఎనలేని కృషి చేశారు. అంజయ్యనగర్‌లోని కామ్రేడ్ ఎద్దు సుబ్బారావు కళ్యాణవేదిక నిర్మాణానికి మారెళ్లగుంటపాలెం గ్రామ సమీపంలోనే వృద్ధాశ్రమంలోని ఒక రూము నిర్మాణానికి విరాళం ఇచ్చి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. సరోజ్ సేవా ఫౌండేషన్ ఆసరా ఆధ్వర్యంలో నిర్మించిన పొత్తూరి సుబ్బమ్మ పేరయ్య కమ్యూనిటీ హాలును తనకున్న 2.75 ఎకరాల భూమిని విరాళంగా ఇవ్వడం జరిగింది. ఆయన కుటుంబ సభ్యులు నిర్మాణానికి విరాళం ఇచ్చి ఉన్నారు. గ్రామ కమ్యూనిస్టు పార్టీలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని కలిగివుండటమే కాక గ్రామ ప్రజల అభిమానాన్ని చూరగొన్న నిబద్ధత కలిగిన కమ్యూనిస్టు కామ్రేడ్ పొత్తూరి పేరయ్య. ఆదివారం ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు కామ్రేడ్ నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) ప్రకాశం జిల్లా కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, కమ్యూనిజం మాసపత్రిక సంపాదకులు ఎంసీ వెంకటేశ్వర్లు, తెలంగాణ ఏఐటీయూసీ రాష్ట్ర నాయకురాలు ప్రేమ్‌పావని, ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, ప్రకాశం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వి హనుమారెడ్డి, సీపీఐ నాయకులు సీ సీతారామయ్య కామ్రేడ్ పొత్తూరి పేరయ్యతో ఉన్నటువంటి పార్టీ పరమైన వ్యక్తిగతమైనటువంటి అనుబంధాన్ని నినదిస్తూ ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ప్రజానాట్యమండలి నాయకులు పావులూరి అంజయ్య, గ్రామ కమ్యూనిస్టు పార్టీ శాఖ కార్యదర్శి నల్లూరి రామారావు, సీపీఐ నాయకులు నల్లూరి గోవిందయ్య, గోగినేని వెంకటేశ్వరరావు (రావు), మద్దిపాడు మండల టీడీపీ నాయకులు మండవ రంగారావు, సరోజ్ సేవా ఫౌండేషన్ అధ్యక్షులు చిడిపోతు వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు, సీపీఐ నాయకులు నాతాని భూపతిరావు, శివనాగేశ్వరరావు తదితరులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఘనంగా నూతన సంవత్సర ఆరాధన

విశాలాంధ్ర-కొనకనమిట్ల : అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర ఆరాధనలు క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి వరకు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఆదివారం షాలోన్ బాప్తి చర్చిలో పాస్టర్ చార్లీ ఎదురాళ్లపాడు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ కిషోర్ కుమార్ తువ్వపాడు బిలీవర్స్ చర్చిలో పాస్టర్ నాగ ప్రసాద్ సిద్ధవరం చర్చిలో పాస్టర్ రాజారావు గొట్లగట్టు బిలీవర్స్ చర్చిలో పెదరికట్ల చిన్నారికట్ల నాగంపల్లి నాగరాజు కుంట గ్రామాల్లోని చర్చిలలో క్రీస్తు సందేశాన్ని పాస్టర్లు వినిపించారు. ప్రత్యేక గీతాలు ఆలపించారు చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ఎమ్మెల్యే బుర్రకు ఎంపీపీ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఎంపీపీ గాయం సావిత్రి ఆదివారం కనిగిరి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు టీటీడీ పాలక మండల సభ్యులు మరియు శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ,మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ,మాజీ సర్పంచ్ పిచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నాయకులను సన్మానించిన మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర-కనిగిరి : నూతన సంవత్సర శుభాకాంక్షలతో ఆదివారం కనిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్మికులు ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సయ్యద్ యాసిన్, కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై.రవీంద్రబాబును ఆదివారం ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి ఆనందంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ, కార్మికులు, నాయకులు ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. కనిగిరి మున్సిపల్ వర్కర్స్ సంఘం నాయకులు నాసర్, కిరణ్, అశోక్, కోటయ్య, జీవన్, సామెల్, ఇమామ్ హుస్సేన్, తాజుద్దీన్, రవి పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నాయకులను సన్మానిస్తున్న కార్మిక నాయకులు

దద్దాల నారాయణను కలిసిన బీటీఏ నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి బిటిఎ ఉపాధ్యాయుల సంఘం నాయకులు ఆదివారం హనుమంతుని పాడు జడ్పిటిసి డాక్టర్ దద్దాల నారాయణను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దద్దాల నారాయణను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బిటిఏ జిల్లా అధ్యక్షులు దద్దల శ్రీనివాసులు, ఆంటోనీ, సిహెచ్ వెంకయ్య, నాగేశ్వరరావు, మాలకొండ స్వామి, రాజారావు పాల్గొన్నారు.

సరితరెడ్డి దంపతులకు సన్మానం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ఏఎంసీ చైర్మన్ సరిత రెడ్డి - మాజీ జెడ్పిటిసి వైఎం ప్రసాద్ రెడ్డి దంపతులను కనిగిరి వైసిపి నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు, కిరాణా మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సరంలో కనిగిరి నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మూలే గోపాల్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండ రెడ్డి,బిటిఏ జిల్లా అధ్యక్షులు దద్దల శ్రీనివాసులు, ఆంటోనీ, సిహెచ్ వెంకయ్య, నాగేశ్వరరావు, మాలకొండస్వామి, రాజారావు, కనిగిరి కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు తడికమల్ల వెంకటేశ్వరరావు ఉన్నారు.

హోంగార్డు అన్నదానం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మార్కాపురం పట్టణంలో వీధుల వెంబడి రోడ్లమీద, నివసిస్తూ ఎటువంటి ఆధారం లేక, ఏ పని చేసుకోలేక ఆకలితో అలమటిస్తున్న టువంటి వృద్ధులకు, అనాధలకు, మతిస్థిమితం లేనటువంటి వారికి నిత్యం దాతల సహకారంతో భోజన సదుపాయ ఏర్పాటలో భాగంగా నేడు మార్కాపురం పట్టణానికి చెందిన టంగుటూరి వెంకటరమణ శ్రీమతి సుస్మితల కుమారుడైన "టంగుటూరి అద్వైత్" పుట్టినరోజు సందర్భంగా పట్టణం లోని వృద్ధులకు, అనాధలకు,మతిస్థిమితం లేనటువంటి వారికి భోజన సదుపాయం కల్పించి వారి ఆకలిని తీర్చి నందున వెంకటరమణ సుస్మితలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హోంగార్డ్ చెన్నుపల్లి కాశయ్య తెలియజేశారు. ఎవరైనా దాతలు ఆర్థిక సహాయ సహకారాలు అందించాలన్నచో 9603580633 నెంబర్‌ని సంప్రదించవలసినదిగా కోరడమైనది.

టీడీపీ బీసీ సెల్ కార్యవర్గం నియామకం

విశాలాంధ్ర-యద్దనపూడి : యద్దనపూడి మండలం బీసీ సెల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా యద్దనపూడికి చెందిన షేక్ బాబు, పూనూరు గ్రామానికి చెందిన బొబ్బేపల్లి సాంబశివరావులు ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా జాగర్లమూడి గ్రామానికి చెందిన షేక్ కరిముల్లా, సూరవరపుపల్లి గ్రామానికి చెందిన గుర్రం నాగేశ్వరరావు, కార్యనిర్వాహ కార్యదర్శిగా అనంతవరం గ్రామానికి చెందిన షేక్ శ్రీను, చిమటవారిపాలెం గ్రామానికి చెందిన పూరిమెట్ల సుబ్బారావు గన్నవరం గ్రామానికి చెందిన షేక్ మౌలాలి కార్యదర్శులుగా జి శ్యామలవారిపాలెం గ్రామానికి చెందిన చల్లా శివకృష్ణ పోలూరు గ్రామానికి చెందిన పోలూరు సిద్దయ్య చింతపల్లి పాడు గ్రామానికి చెందిన గంగవరపు రంగయ్య, చిమటీవారిపాలెంకు చెందిన బొడి కొండ య్యలను ఎన్నుకున్నారు. వీరిని మండల టిడిపి నాయకులు రాయపాటి సీతయ్య, కనపర్తి నాగేశ్వరరావు, గుదే తారక రామారావు, కే వంశీ, ఈరపనేని వాసు బత్తుల కోటేశ్వరరావు, కోయ సతీష్, పత్తిపాటి వేణు బట్టు శ్రీనివాసరావు, వీరస్వామి శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడాకారులకు బహుమతులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : క్రిస్మస్ నూతన సంవత్సర సందర్భంగా శనివారం మండల పరిధిలోని ఉమ్మనపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో నారాయణపల్లి జట్టు విజేతగా నిలిచి బహుమతికి ఎంపిక అవ్వడం జరిగింది. విజేతగా నిలిచిన జట్టుకు టీడీపీ రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్ప రంగ సాయి యాదవ్ చేతుల మీదుగా 15,116లు నగదును మరియు స్టీల్‌ను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగసాయి యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను గుర్తించి తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. అలానే గెలుపు ఓటములకు ప్రాధాన్యత ఇవ్వకుండా తమలోనే నైపుణ్యాన్ని క్రీడాకారులు మెరుగుపరుచుకోవాలన్నారు. అలానే క్రీడలు ద్వారా యువతలు జాతీయ భావం పెంపొందడంతోపాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయన్నారు.

నారాయణస్వామి దేవస్థానంలో కదిరి పార్ధసారధి పూజలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని మిట్టపాలెం నారాయణ స్వామి దేవస్థానంలో మరియు వరికుంటపాడు లోని సాయిబాబా గుడిలో నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం కదిరి బాబురావు విద్యాసంస్థలు సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నూతన సంవత్సరంలో అన్నింటా శు భాలు కలగాలని అందరు సుఖసంతోషలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నున్నా నారాయణ తదతరులు స్వామి వార్లని దర్శించుకున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-సీఎస్‌పురం : చంద్రశేఖరపురం మండ లంలోని కోవిలంపాడు పంచాయితీలోని మిట్టపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానం యొక్క 2023 నూతన సంవత్సర క్యాలెండరును కనిగిరిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుర్రా మధుసూధన యాదవ్ టి.టి.డి.పాలక మండలి సభ్యులు, ఆలయ ట్రస్టబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమములో సీఎస్‌పురం మండలం, యం.పి.పి మూడమంచు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, ఆలయ కార్య నిర్వహణాది కారి నర్రా నారాయణరెడ్డి, వైస్ యంపిపి ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొనారు.

ఘనంగా న్యూఇయర్ వేడుకలు

కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ ఉషామురళీ

విశాలాంధ్ర-దొనకొండ: నూతన సంవత్స రంలో మండల ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలంటూ ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బొరిగొర్ల ఉషామురళీ దంపతులను వైసీపీ మండల నాయకులు, కార్యకర్తలు కలిసి పుస్తకాలు, పెన్నులు వంటివి బహుకరించి, పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ ఉషామురళీ, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారి దేవానంద్ భారీ కేకును కట్ చేసి పంచి పెట్టారు. తహశీల్దార్ కాలే వెంకటేశ్వ రరావు, ఎంఈఓ సాంబశివరావును పలువురు కలుసుకుని పూలమాలలు, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ యం.సుధాకర్, వైఎస్ ఎంపీపీ వడ్లమూడి వెంకటేశ్వర్లు, మిట్టా కోటిరెడ్డి, వైసీపీ మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, పి.మూర్తయ్య, గార్లపాటి యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని వేముల బండ గ్రామంలో గల శ్రీ షిరిడి సాయి గానుగ మందిరం అనాధ వృద్ధాశ్రమంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనాధలు వృద్ధులు చిన్నారుల మధ్య తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పొట్లూరి శ్రీనివాసరావు వారి తండ్రి రిటైర్డ్ అటెండర్ జ్ఞాపకార్థం దుస్తులు దుప్పట్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం శ్రీ షిరిడి సాయి గానుగ మందిరం ట్రస్ట్ చైర్మన్ రిటైర్డ్ ప్రధానో పాధ్యాయుడు గుమ్మడిల్లి వెంకటరావు ఆధ్వర్యంలో జరిగినది అనంతరం స్వామి వద్ద కేకును కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న న్యాయమతుల్లా తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక బ్రిలియంట్ కంప్యూటర్ సెంటర్‌లో 2023 నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బ్రిలియంట్ కంప్యూటర్స్ అధినేత డాక్టర్ న్యామతుల్లా భాషా, మేనేజింగ్ డైరెక్టర్ తహురాలు హాజరై కేక్ కట్ చేసి విద్యార్థులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. న్యామతుల్లా మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా 50 మంది విద్యార్థులకు బ్రిలియంట్ కంప్యూటర్ సంస్థ ద్వారా ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ కావాల్సిన వారు ఈనెల 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కోర్సు కో ఆర్డినేటర్ కోటేశ్వరరావు, డైరెక్టర్ అఖిల్, బోధనా, భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉగ్రకు కేక్ తినిపిస్తున్న ఫిరోజ్

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగు యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఉగ్ర యువతకు, ప్రజలకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో కనిగిరి నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో కలిగి ఉండాలని ఉగ్ర ఆకాంక్షించారు. తెలుగు యవత అధ్యక్షుడు ఫిరోజ్ ఉగ్రకు కేక్ తినిపించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గవదగట్ల పెద మాలకొండయ్య, నజముద్దీన్, తిరుపాలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన దోర్నాలలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో, దోర్నాల ఎంపీపీ, గుమ్మా పద్మజ యల్లేష్, మండలంలోని ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మండలం లోని పలువురు నాయకులు అధికారులు ఎంపీపీ కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీవో నాసర్‌రెడ్డి, మరియు మండలంలో నాయకులు, పంచాయితీ కార్యదర్శులు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, ఎస్ మోహన్‌రావు, అంజనీ కుమార్, రంగయ్య, సునీత, సంధ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో దోర్నాల సర్పంచ్ చిత్తూరు హారిక కేక్ కట్ చేసి తోటల మండల ప్రజలకు నూతన సంవత్సర శు భా కాంక్షలు తెలియజేశారు. ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. అలాగే మాడలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో, ఎస్సై శ్రీనివాసరావు, స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో తాసిల్దారు ఏ.వేణుగోపాల్, ఎంపీడీవో కార్యాలయంలో, ఎంపీ డీవో నాసర్‌రెడ్డి, స్థానిక ప్రభుత్వ వైద్యశాల యందు భాస్కర్ కుమార్‌లు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్ కిరణ్ కుమార్, వర్ధన్ నాగరాజు పాల్గొన్నారు.

రామానాయుడుకు శుభాకాంక్షలు తెలుపుతున్న పెంచికల రామకృష్ణ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : నూతన సంవత్సర శు భాకాంక్షలు సందర్భంగా హనుమంతునిపాడు మండల కాపు ఉపాధ్యక్షులు పెంచికల రామకృష్ణ ఆదివారం కనిగిరి కాపు అధ్యక్షుడు డాక్టర్ రామానాయుడును వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి లక్ష్మీనారాయణ, గంధం ఆదినారాయణ, నక్క శ్రీనివాసులు, గంధం వీరనారాయణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సింగరాయకొండ : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సింగరాయకొండ సుందర్ నగర్‌లోని తాటిపర్తి నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు కేక్ కట్ చేసి తాటిపర్తి చంద్రశేఖ‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వైస్ ప్రెసిడెంట్ ప్రతినిధి షేక్ సుభాని, షేక్ మస్తాన్, వెంకటరావు చౌదరి, సవలం కోటేశ్వరరావు, పేముల జాన్ కిషోర్, డివి సుబ్బారావు, శుభకర్, గౌడపేరు అనిల్, సతీష్, అశోక్, ప్రణయ్ కుమార్, జాన్సన్, నాని మరియు యువత పాల్గొన్నారు.

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని కొండేపి రోడ్‌లో గల వైయస్సార్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండేపి నియోజకవర్గంలోని ఆరు మండలాల వైసీపీ కార్యకర్తలు నాయకులు అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి వరికూటి అశోక్‌బాబుకు పూల గుచ్చాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. మండల నాయకులు నూతన సంవత్సరాలు శు భాకాంక్షలు తెలిపారు. పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన మీద ఉందని ఆరు మండలాల వైసీపీ కార్యకర్తలకు నాయకులు తెలియజేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపిన వారికి అల్పాహారం ఏర్పాటు చేశారు.

విశాలాంధ్ర-సింగరాయకొండ : టంగుటూరులోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో కొండేపి నియోజకవర్గ ఇన్చార్జి వరకు అశోక్ బాబు సతీమణి భార్య లక్ష్మీని సింగరాయకొండ మండలం నుండి వైఎస్ఆర్‌పి నాయకులు కార్యకర్తలు భారీగా చేరుకొని శాలువాలతో సన్మానించి బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర-కనిగిరి : ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ సారథ్యంలో కనిగిరి వైయస్సార్ భవన్‌లో ఆదివారం వైభవంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. కనిగిరి నియోజక వర్గంలోని ఆరు మండలాల పట్టణ ప్రజలు, యువకులు, మహిళలు, రాజకీయ నాయకులు, అధికారులు ఎమ్మెల్యే బుర్రకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే బుర్ర, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్పిటిసి కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కౌన్సిలర్లు అధికారుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు రంగనాయకుల రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, మున్సిపల్ అధికారులు, వైసీపీ మండల కన్వీనర్ సంగు సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, పంచాయతీరాజ్ శాఖ, ఉపాధి హామీ, ఐసిడిఎస్, విద్యుత్, హౌసింగ్, రెవిన్యూ, పోలీస్, ఉద్యాన, వ్యవసాయ, వైఎస్ఆర్ ఇందిరా కాంతి పదం, మెప్మా, ఉపాధ్యాయ సంఘాలు, వసతి గృహ అధికారులు, ఎమ్మెస్సార్, ఎంఎస్ ఎంకళాశాలల ప్రిన్సిపాల్‌లో కరస్పాండెంట్లు కలిసి ఎమ్మెల్యే బుర్రాలకు అభినందనలు తెలిపారు.

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం పలువురు మండల స్థాయి అధికారులు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, తదితరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే యుగకీర్తి, ఈఓఆర్డి ప్రసన్న కుమార్, ఎంఈఓ జి సుబ్బయ్య, సిడిపిఓ భారతి, గ్రామ కార్యదర్శుల బృందం, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, ఎంపీపీ, జడ్పిటిసి తదితరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, దర్శి ఏఎంసీ మాజీ చైర్మన్ ఐ వేణుగోపాల్‌రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, బెల్లంకొండవారిపాలెం సర్పంచ్ పి సుమలత శ్రీకాంత్‌రెడ్డి, మల్కాపురం సర్పంచ్ కాలేశావలి, తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్ పాల్గొన్నారు.

జిల్లా అధినేతలకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-తాళ్లూరు : తాళ్లూరు మండలం ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి తదితరులు ఆదివారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి తదితరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్‌రెడ్డిలకు శాలువాలు కప్పి బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి కుటుంబ సభ్యులు, ఇతర వైసిపి నాయకులు, దర్శి మున్సిపల్ కౌన్సిలర్ వీసీ రెడ్డి, జి యల్లమందారెడ్డి, తదితరులు ఉన్నారు.

భీమా కోరేగావ్ మహారవీరుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం

విశాలాంధ్ర-ఒంగోలు : భీమా కోరేగావ్ మహారవీరుల విజయోత్సవ కార్యక్రమం ఆదివారం దళిత ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మహార వీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ 204 సంవత్సరాల క్రితం మహారాష్ట్రలోని పీష్వా బ్రాహ్మణ రాజులపై అత్యంత హేయంగా హీనంగా చూడబడుతున్న మహర్ వీరులు తమ బానిసత్వం నుంచి విముక్తి కోసం కేవలం 500 మంది మహర్ వీరులు 20 వేల పీష్వా సైన్యాన్ని ముట్టి కరిపించి విజయం సాధించిన రోజు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927లో మహారవీరుల స్థూపాన్ని సందర్శించి ఇది దళిత వీరుల ఆత్మగౌరవ విజయోత్సవ స్థూపంగా ప్రకటించారు. ఆనాటి నుండి భీమా కోరేగాం అమరవీరుల విజయోత్సవ కార్యక్రమం ప్రతి సంవత్సరం దేశంలో జరుగుతూ ఉంది. ఈ కార్యక్రమంలో జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు రంగారావు విప్లవ

అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు

యువజన సంఘం రెడ్ స్టార్ రాష్ట్ర కన్వీనర్ భీమవరపు సుబ్బారావు అంబేద్కర్ విద్యార్థి యువజన సంఘం నాయకులు కిరణ్, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురాం శ్రీను, బిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పత్ర వెంకట్రావు, కల్లగుంట మోహన్ రావు, పి జలరామయ్య, సువర్ణ బాబు, రిటైర్డ్ డి ఈ ఓ మధుసూదన్ రావు. రిటైర్డ్ ఎమ్మార్వో ఎం చంద్రశేఖర్ రాజు కే.చంద్రశేఖర్ లెక్చరర్ కారుమంచి ప్రభుదాసు, రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ బి.గోపి, ఏపిఎం సప్పిడి వెంగళరావు, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రామలింగం రమేషు, ఐఎల్ పి నాయకులు దాసరి సుందరం, రచయిత పిన్నికి శ్రీనివాస్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు జార్జి, మిరియం అంజిబాబు, విద్యార్థి జేఏసీ నాయకులు జగదీష్, ఓపిడిఆర్ అధ్యక్ష కార్యదర్శులు గాలి సంగీతరావు, ఏ ఎల్ ప్రసాద్ ప్రజా రచయిత పిన్నికి శ్రీను దళిత బహుజన రచయిత రెబ్బవరం ఉదయ్, పి వై ఎల్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, ప్రజా స్వామిక వాదులు లింగా వెంకటేశ్వర్లు జగన్ తదితర సంఘాల నాయకులు పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు. భీమా కోరేగాం మహార వీరులకు నీలి లాల్ సలాం కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడుదాం, రాజ్యాంగాన్ని పరిరక్షించు కుందాం, భావ స్వేచ్ఛ హక్కును కాపాడు కుందామని నినాదాలు చేశారు.

డిఎస్పీ నారాయణస్వామిని కలిసిన టీడీపీ నేతలు

డిఎస్పీ నారాయణస్వామికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా హనుమంతునిపాడు మండల టీడీపీ శ్రేణులు మాజీ మండల అధ్యక్షులు గాయం తిరు పతిరెడ్డి, ముప్వ రంగ సాయి యాదవ్, గాయం కృష్ణారెడ్డి, కోటపాటి శేషయ్య, గంగిరెడ్డి రమేష్‌రెడ్డి, కూడలి రోశయ్య, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, మోరా శశికాంత్‌రెడ్డిలు కలసి ఆదివారం దర్శి పట్టణంలో ఉన్న డిఎస్పీ కార్యాలయం నందు డిఎస్పీ నారాయణస్వామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : మున్సిపాలిటీ పరిధిలోని 11వ సచివాలయంలో కొత్తగా మంజూరైన వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛన్లను ఆదివారం కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి ఆదివారం పంపిణీ చేశారు. కొత్తగా పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు అర్హులందరు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్, చైర్మన్ అబ్దుల్ గఫార్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ పులి శాంతి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు బసిరెడ్డి పిచిరెడ్డి, చింతలపూడి చెంచులు సచివలయ సిబ్బంది పాల్గొన్నారు.

'విశాలాంధ్ర' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బూచేపల్లి

విశాలాంధ్ర-దొనకొండ: జాతీయ తెలుగు దిన పత్రిక విశాలాంధ్ర నూతన సంవత్సర కేలండర్‌ను దర్శి మాజీ ఎమ్మెల్యే డా॥ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి వైసీపీ మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డితో కలిసి ఆదివారం చీమకుర్తిలో ఆవిష్కరించారు. శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గత 71 ఏళ్ళ గా నిజ వార్తలు నిర్భయంగా సేకరిస్తూ, ప్రజా సమస్యలపై అధికారులను, ప్రజా ప్రతినిధులను ప్రశ్నిస్తూ, విశాలాంధ్ర పత్రిక పాఠకులతో మమేకమై చేస్తున్న సేవ ఎనలేనిదన్నారు. విశాలాంధ్ర పాఠకులకు, విలేఖరులకు, సిబ్బందికి, మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, నూనె వెంకటరెడ్డి, తమ్మనేని సుబ్బారెడ్డి, విప్పర్ల సుబ్బయ్య, ఐలూరి శ్రీనివాసరెడ్డి, కాలూరి రమణయ్య, గొంగటి పోలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'విశాలాంధ్ర' క్యాలెండర్‌ని ఆవిష్కరించిన దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : విశాలాంధ్ర 2023 క్యాలెండర్‌ను హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ చేతుల మీదుగా ఆదివారం నాడు కనిగిరి పట్టణంలోని మాచవరం దగ్గర ఉన్న దద్దాల నారాయణ ఫాంహౌస్‌లో నూతన సంవత్సర విశాలాంధ్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించే ముందుగా కేక్ కటింగ్ నిర్వహించి క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. దద్దాల నారాయణ మాట్లాడుతూ విశాలాంధ్ర జాతీయ దినపత్రికని పక్షపాతంగా వార్తల రాయడం వామపక్ష భావజాలంతో 75 వసంతాలు పూర్తి చేసుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలానే పత్రిక నిరంతరం బడుగు బలహీన వర్గాల రైతుల కోసం కార్మికుల కోసం కమ్యూనిస్టు భావాలతో నిండి ఉన్నదని జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ అన్నారు. కార్యక్రమంలో వెంకటయ్య, అల్లూరయ్య,ఓబులేసు, లక్ష్మణ, బాలిరెడ్డి, పుట్టా సుబ్బారావు, మీరావలి, పవన్ కళ్యాణ్, షరీఫ్, పుట్టా రమేష్, ఈ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు.

బాలినేనికి దద్దాల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా మాజీ మంత్రి వర్యులు వైయస్సార్ రీజినల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసులరెడ్డిని ఆదివారం హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ ఒంగోలు నగరంలో బాలినేని స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

బ్రహ్మారెడ్డిని సన్మానించిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి సీనియర్ వైసీపీ నేత వీరంరెడ్డి బ్రహ్మారెడ్డిని ఆదివారం పలువురు వైసీపీ నేతలు కలిసి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ నూతన సంవత్స రంలో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో తమినేని పనింద్రరెడ్డి, పందు, అమర్నాథ్ రెడ్డి, నాని, ఎంపీటీసీ వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మారం వెంకారెడ్డికి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-చీమకుర్తి : నూతన సంవత్సర శుభాకాంక్షలు సందర్భంగా ఏఎంసి మాజీ అధ్యక్షులు మారం వెంకారెడ్డిని చీమకుర్తి మండల యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ సభ్యులు ఆదివారం చీమకుర్తి పట్టణం లోని స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ చీమకుర్తి మండల శాఖ మారం వెంకారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల యూటీఎఫ్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు సెక్రెటరీచలువాది శ్రీని వాసరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.